## పాఠము-25

# జాదులోని కొన్ని విధానాలు

ఇమాం అహ్మద్ బిన్ హంబల్, ముహమ్మద్ బిన్ జాఫర్ నుంచి, ఆయన అవుఫ్ బిన్ హిబ్బాన్ బిన్ అల్అలా నుంచి, ఆయన ఖతన్ బిన్ ఖుబైసా నుంచి, ఆయన తన తండ్రి ఖుబైసా నుంచి, ఆయన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) నుంచి ఈ విధముగా ఉల్లేఖించెను. "పక్షులను ఎగురవేసి శకునము తీయుట, భూమిపై రేఖలు గీసి ప్రశ్నలు తీయుట (ప్రశ్నశాస్త్రము), ఏదైనా అడ్డు వచ్చినచో చెడు అని భావించుట, ఇవన్నీ జాదు యొక్క విధాన ములు.

(దీనిని ముస్నద్ అహ్మద్, అబూదావూద్, నసాయి, ఇబ్నె హిబ్బాన్ సహీలో పొందుపరచెను.)

హజరత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి అల్లాహు అన్హుమా) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఈ విధముగా ప్రబోధించెను: "ఎవరైతే జ్యోతిష్యములో ఎంత భాగము నేర్చుకొనెనో, అంత జాదు నేర్చుకున్నట్లు, ఎంత ఎక్కువ నేర్చుకుంటే, దాని కారణముగా అంత (భాగము) ఎక్కువ పాపము పెరుగును." (అబూదావూద్, సహీ సనద్తో పొందుపరచెను)

హజరత్ అబూ హురైర (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: ఎవరైతే ముడివేసి దానిలోకి ఊదునో, నిశ్చయముగా అతడు జాదు చేసెను. ఎవరైతే జాదు చేసెనో అతడు బహుదైవారాధనకు పాల్పడెను, ఏ వ్యక్తి అయినా (తన నడుముకు, మెడకు, చేతికి) ఏదైనా (కట్టిన లేక) వ్రేలాడదీసిన యెడల అతనిని దానికి అప్పగించబడును. (సునన్ నసాయి)

హజరత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించెను: "నేను మీకు "ఇదతు" గురించి తెలుపనా? అది ఒక దాడి. దాని ద్వారా ప్రజలలో కలత రేపబడును." (ముస్లిం)

హజరత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించెను: కొన్ని ప్రసంగాలలో కూడా 'జాదు' లాంటి ప్రభావం ఉండును.

## దీనిలో 6 ప్రకరణములు కలవు

1. 'తర్ఖ్', 'తీయర', 'అయాఫ', 'జిబ్త్' అన్నీ జాదు విధానములు.
2. ఈ మూడింటి గురించి వివరముగా తెలుపబడెను.
3. జ్యోతిష్యము కూడా జాదులో ఒక విధానము.
4. ముడివేసి ఊదుట కూడా జాదు విధానము అని చెప్పబడింది.
5. చాడీలు చెప్పి ప్రజలలో కలత రేపుట కూడా జాదు విధానము.
6. కొంతమంది వాక్చాతుర్యము కొన్ని సమయాలలో జాదులాగ పని చేయును.